# NANOS

## Patient Brochure

# Blepharospasm

*Copyright © 2016. North American Neuro-Ophthalmology Society. All rights reserved. These brochures are produced and made available "as is" without warranty and for informational and educational purposes only and do not constitute, and should not be used as a substitute for, medical advice, diagnosis, or treatment. Patients and other members of the general public should always seek the advice of a physician or other qualified healthcare professional regarding personal health or medical conditions.*

# బ్లెఫరో స్పాసమ్

బినైన్ ఎస్సెన్షియల్ బ్లెఫరో స్పాసమ్ (బి.ఇ.బి)

ఈ వ్యాధి లక్ష మందిలో 5గురికి మాత్రమే కనిపిస్తుంది. కనురెప్పల కదలికలను బట్టి దీనిని గుర్తిస్తారు. కనురెప్పల వెంటవెంటనే మూయట, తెరవటం కనురెప్పలు ధ్గరగా ముడుచుకొని చూడటం, కనురెప్ప కనుగుడ్డును చూపు కనిపించగుండా కప్పివేయుట వీటి లక్షణాలు. బినైన్ అంటే జీవితాంతం వుండే సమస్య కాదు అని, ఎసెన్షియల్ అనగా బయట నుండి కాకుండా స్వయంఘా సరిచేయగలదు అని అర్ధం. ఈ వ్యాధికి బొటలినం టోక్సిన్ తో చికిత్స చేయవచ్చు. దీనికే మరొక పేరు బొటాక్స్.

బ్లెఫరో స్పాం అసహజంగా ఉండే కనురెప్ప కదలికలను తెలియచేస్తుంది. ఎక్కువ కాంతిలో కంటిరెప్ప సహజంగా వుంటుంది. వ్యాధి కారక కణజాలం వలన కళ్ళు పొడిబారతాయి. ఈ పరిస్థితులలో పేషంటు డాక్టరును సంప్రదించరు. ఈ వ్యాధి సాధారణంగా ఎక్కువ కాంతిలో కళ్ళు ప్రతిబింబించటం, మానసిక ఒత్తిడి వలన కనురెప్పల పై కొవ్వు పేరుకుపోవటం వలన వస్తుంది. కళ్ళు పొడారిపోవటం వలన బ్లెఫరో స్పాసమ్ రావచ్చు. పేషంటు కన్నీల వలన కొంత విశ్రాంతి పొందుతాడు మరియు పేషంటుకు ఎఫ్.ఎల్41 లెన్స్ వాడకం వలన ఉపయోగముంటుంది.

బి.ఇ.బి. అనే వ్యాధి ఎక్కువ మధ్య వయస్కులైన స్త్రీ పురుషులలో కనిపిస్తుంది. బి.ఇ.బి. వ్యాధికి మెదడులోని Basal Ganglia సరిగ్గా పనిచేయకపోవటం కారణం, మెదడులోని బాసల్ గాంగ్లియ కనురెప్ప కదలికలను నియంత్రిస్తుంది. చాలా మంది పేషంట్స్ ఈ వ్యాధి లక్షణాలను గిర్తించలేరు. డ్రైవింగ్, రీడింగ్, జాగింద్, నడక వంటి పనులలో తగిన జాగ్రత్తలు తీసుకోవటం చేయాలి. కనురెప్పలు గట్టిగా మూసుకొని కొన్ని సెకన్లు, నిమిషాలు, గంటలు వుండటం జరుగుతుంది. కొంతమందిలో రాత్రి నిద్ర తరువాత కనిపిస్తుంది. ఇది కొన్ని గంటలలో తగ్గిపోయేది లేదు. మరికొంత మంది పేషంట్స్ దవడను కదిలింఛ్టం ద్వారా రిలాక్స్ అవుతారు. ఉదాహరణకు చూయింగ్ గం, విజిలింగ్, చిన్నగా పాటలు పాడటం వంటివి చేయటం ద్వారా డ్రైవింగ్ రీడింగ్ చేస్తుంటారు.

మైగి సిండ్రోం:

కొంతమంది పేషంట్స్ కన్ను పూర్తిగా కప్పివేయబడి, కండరాలు అసహజస్థితిలో వుంటాయి. చివరకు కనురెప్పల నుండి ముఖము మరియు మెడ ప్రత్యేకంగా పెదవులకు మరియు గడ్డం వరకు వ్యాపిస్తుంది. ఈ విధంగా నోరు, దవడ వరకు వ్యాపించిన దానిని మైగి సిండ్రోం లేదా ఓరోమండిబులర్ డైస్టొనియా అంటారు. దీనిని కూడా బొటాక్స్ తో చికిత్స చేయవచ్చు.

బొటలినం టాక్సిన్:

బొటాక్స్ అనబడే ఈ చికిత్సా విభాగం చాలా బాగా ఈ వ్యాధికి ఉపయోగిస్తుంది. ఈ వ్యాధికి గురైన ప్రదేశాలలో ఈ మందును ఒక చుక్క చర్మం క్రిందకు చేస్తారు. ఈ విధంగా ముఖానికి రెండువైపులా చేస్తారు. ఇది తీసుకున్న కొన్ని రోజుల వరకు చిన్న చిన్న కండరాలు ఉత్తేజంగా, విశ్రాంతిగా వుండి ఈ వ్యాధి నుండి రక్షణ కలిగిస్తాయి. చాలా మంది కంటి నరాల వైద్యులు నరాల వైద్యులు బొటాక్స్ చికిత్సను ఆమోదిస్తున్నారు. ఈ ఇంజక్షన్ డాక్టర్ సమక్షంలో చేయుటకు పది నుండి పదిహేను నిమిషాలు పడుతుంది.  ఈ ఇంజక్షన్ మూడు నెలల పాటు పనిచేస్తుంది. తరువాత తిరిగి మరల ఇంజక్షన్ తీసుకోవాలి. ఈ ఇంజక్షన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు లేవని చాలా మంది రోగులు చెప్పారు. కొంతమందిలో ఇంజక్షన్ చేసిన చోట్ల దురద రావటం అప్పుడప్పుడు కనురెప్ప శుష్కించుట, ద్వంద్వ దృష్టి రావటం జరిగిందని చెప్పారు.

అప్రాక్సియా ఆఫ్ లిడ్ ఓపెనింగ్:

కనురెప్పను తెరవటం చాలా కష్టమైన వారి పరిస్థిని అప్రాక్సియా ఆఫ్ లిడ్ ఓపెనింగ్ పరిస్థితి అంటారు. ఒక బ్లెఫెరో స్పాం పేషంటు అప్రాక్సియా ఆఫ్ లిడ్ ఓపెనింగ్ స్థితిలో ఉంటే కనురెప్పలు మూసిన తరువాత ఆకస్మిక చైతన్యం ఆగిపోవటంతో కనురెప్పలు తిరిగి తెరవలేని స్థితిలో ఉంటారు. అప్రాక్సియాలో ఉన్న పేషంటు కనురెప్పలు బలవంతంగా తెరవటానికి ప్రయత్నించాలి లేదా వేళ్ళతో అయిన కనురెప్పలు తెరవాలి. బ్లెఫరో స్పాం పేషంట్ కు కంటిరెప్పల కదలికల నియంత్రణ

మెదడు చేస్తుంది. అప్రాక్సియా పేషంటు కనురెప్పలు తెరుచుకోవాలని మెదడు సంకేతాలను అందిస్తుంది. బొటాక్స్ చికిత్స మాత్రమే కాకుండా మందులను కూడా వాడవలసిందిగా అప్రాక్సియా పేషంట్లకు చెప్తారు.

తరచుగా అడుగు ప్రశ్నలు:

బొటాక్స్ ఇంజక్షన్ చేసిన తరువాత శరీరంలో ఆనవాళ్లు కనిపెట్టగలమా?

లేదు. బొటాక్స్ ఇంజక్షన్ చర్మం కింద చేయుట వలన ఎటువంటి ఇబ్బందులు శరీరానికు ఉండవు. చాలా తక్కువ మోతాదులో అవసరమైన చోట చేస్తారు.

ఇంజక్షన్ చేసిన చోట బాధ పెడుతుందా?

చాలా సన్నని సూది వాడుట వలన నొప్పి ఉండదు. చాలా మంది చాలా కొద్ది సెకన్లు మాత్రమే ఇబ్బందిగా ఉందని చెప్పరు.